మోహన శతకము

13351

ఓం.

శ్రీమహాగణాధిపతయేనమః.

మహేశశతకము

(మూస్త్రసబోధ ద్విపద శివభజన కీర్తనలు.)

ఇయ్యవి,

(వేంకటగిరి సమస్థానం యిలాకా కోటసీమలో చేరిన)

కల్లూరు పురవాసులగు, బాలకవి

కల్లూరు శేషగిరిరావుచే

రచియింపబడి

మామిళ్లపల్లి లచ్చయ్య ద్రవ్యసహాయముచే

బెజవాడ మారుతీ ముద్రాక్షరశాల యందుం

గుంపెని హనుమంతరావుచే

ముద్రింపబడియె.

1917.

మొదటికూర్పు 500 ప్రతులు. వెల 0-3-0

ఓం.

శ్రీ మహాగణాధిపతయేనమః

శ్రీ మ హే శ శ త క ము

(మానసబోధ ద్విపద శివభజన కీర్తనలు.)

ఇయ్యవి,

(వేంకటగిరి సమస్థానం యిలాకా కోటసీమలో చేరిన)

కల్లూరు పురవాసులగు, బాలకవి

కల్లూరు శేషగిరిరావుచే

రచియింపఁబడి

మామిండ్లపల్లి లచ్చయ్య ద్రవ్యసహాయముచే

బెజవాడ మారుతీ ముద్రాక్షరశాలయందు

గుంపెని హనుమంతరావుచే

ముద్రింపబడియె.

1917.

మొదటికూర్పు 500 ప్రతులు

వెల 0—3—0.

పీ ఠి క.

ఓ సుగుణగణ విరాజితులారా! పుణ్యాత్ములారా!

ఈగ్రంథము యిప్పటికి షుమారు 9 సంవత్సరముల క్రిందట బహు బాల్యవయస్సునందు యీకవి రచించినప్పటికి నాట నుండి అచ్చుగూర్పించుటకు ప్రయత్నించినను, వీలు కలుగదయ్యెను, ఇట్లుండగా, నేటికి పరమేశ్వరుని కృపచే, నైజాము యిలాకా, నల్లగొండజిల్లా, సూర్యాపేట తాలూకా, కోటపహాడు పురవాసులును, వైశ్యకులజులును, అగు, మామిండ్లపల్లి లచ్చయ్య శ్రేష్టిగారు యీగ్రంథము అచ్చుగూర్పించుడని నన్ను కోరి తనయొక్క ద్రవ్యసహాయము జేయబడిరి. గాన యీగ్రంథమును అచ్చుగూర్పించితిని. సజ్జనసమ్మతుడగు లచ్చయ్య శెట్టిగారిని వీరి భార్యయగు రామాంబను వీరి కుమారులగు, వీరయ్య, సత్యనారాయణ, వెంకన్న యను వారలను వీరి కుటుంబినులను యీపరమేశ్వరుడు రక్షించుగాతయని సంతోషమున ఆశీర్వాదించెదను.

ఇట్లు,

కల్లూరి రామశర్మ.

శ్రీ మహేశశతకము.

శ్రీగౌరీహృదయేశ్వర ।
రాగద్వేషాదిరహిత ♦ రాజితశోభా ।
నాగజమదవిధ్వంసక ।
భోగీశవిభూషపుణ్య ♦ పోషమహేశా॥ 1

కం॥ నగరాజతనయసుతున । త్యాగిశితవిభవునిగజాస్యు ♦ నారయమదిలోఁ । బొగడి శతకంబు సల్పెద । నిగమస్తుతనాఁడు చెంత ♦ నిల్వుమహేశా॥ 2

కం॥ నేరరుబ్రహ్మేంద్రాదులు । నేరరుతాపసగణంబు ♦ నేరరు ప్రమథుల్ । నేరుపుఁగలనీమహిమను । నేనసనేనెటులందఁ దలుప ♦ నేర్తుమహేశా॥ 3

కం॥ శంబరకరశంబరధర । శంబర రిపుహరణసర్వ ♦ జగదాధారా । శంబర జశత్రు జూటా । అంబరశిఖసత్యవర్ధ నాత్మ మహేశా॥ 4

కం॥ తల్లివిఁదండ్రివినీవని । సల్లలితంబుగనుభక్తి ♦ సల్పితినికనా । తొల్లిటిజన్మఁపుపాపం । బెల్లన్ విడఁద్రోయుశాంక ♦ గీశమహేశా॥ 5

కం॥ పరమేశ్వరభూతేశ్వర । పురహరదీనార్తిహరణ ♦ భువనాధిపశ్రీ । వరనుతపదజలజద్వయ । సురుచిరయశమానిచిత్త ♦ చోరమహేశా॥ 6

కం॥ పూర్వభవంబుననేదో । గర్వంబుననేమిఖలముఁ ♦ గావించితినో । సర్వేశనిర్దలాపక । శార్వాణీ హృదయకుముద ♦ చంద్రమహేశా॥ 7

కం॥ సుత్రామునిరక్షించఁగ । రాత్రించరవరులఁదున్మిరా ♦ జిల్లవెనా । స్తోత్రంబులేలవినవో । ధాత్రీధరనిలయమహిత ♦ ధైర్యమహేశా॥ 8

కం॥ బాలకులుచితంబెఱుఁగక । జాలన్ ధాండిక మొనర్చు ♦ స

మయాంబునదా । మేలరెజననీజనకులు । లాలితముగ౽దమ
కుమారు ♦ లంచుమహేశా॥ 9

కం॥ అబ్జాబ్జాబ్జాక్ష మహా । దబ్జమహీధర సుచాప ♦ అబ్జాక్షు
స... । అబ్జగణమిత్ర సన్నుత । అబ్జోద్భవ వరద చిత్సు ♦
ఖాంత్మమహేశా॥ 10

కం॥ శ్రీపార్వతీమనోహర । తాపసమందార కాష్ట ♦ దానవహర
న । న్నెపగిది౽గావ నెంచెదో । నీపాలి౽ట౽బడినవాఁడ ♦ నిజ
ముమహేశా॥ 11

కం॥ కను ముదమున౽ గొనియాడుచు । వడిరాలల౯ ఉన్నవనట్టి ♦
వైష్ణవబాలుం । డడు౽గనివరమంచితగతి । నిడినాడవుభక్తు
డంచు ♦ నెంచిమహేశా॥ 12

కం॥ బాణాసురు౽గోరికకై । శోణపురద్వారమందు ♦ సొంపుగ
సతితో । వాణీశవినుతకావలి । జాణత్వమె నేర్పుమీర ♦
సల్పమహేశా॥ 13

కం॥ యోచించిపాలు౽ద్రాపను । కూచమ్మను కాను నాఁడు ♦
కోర్కులొసంగ౯ । యాచించెదనీకృపకో । బూచులగుమి
తే౽డధీర ♦ పోషమహేశా॥ 15

కం॥ రోకలిచేదండించ౽గ౽ । జేకొనినిమ్మవ్వనతి ♦ ప్రసిద్ధిగనటనీ ।
వేకరణి మెచ్చినాడవొ । నీకరుణోద్ధితమెఱుంగ ♦ నేరమహేశా॥

కం॥ కన్నప్పనియెను భక్తు౽డు । బన్నగపిసితంబు నియ౽గ ♦ భ
క్షించితగ౯ । మన్ననచేరక్షించితి । వన్నా నీమహిమ లె
న్న ♦ వశమె మహేశా॥ 16

కం॥ కంటెనినీప్రౌఢత్వము౽ । గుంటెనపని౽జేసితౌర ♦ గురుకులున
కుము । క్కంటిపరాత్మరనావెను । వెంటఁ౯ వసియింపు వేద ♦
వేద్యమహేశా॥ 17

కం॥ దక్షాధ్వరవిధ్వంసక । అక్షీణకృపాకటాక్ష ♦ అతులితచ

రితా । సాక్షాత్కరించి దయచే । రక్షించెదు సమయమిది
యో మారమహేశా॥ 18

కం॥ బాణాసురగర్వాంతక । బాణా గాంగేయశైల ◆ బాణాసన
శ్రీ । వాణీశవినుతచరణా । స్థాణూ నీమహిమ నెఱుఁగ ◆ జా
లమహేశా॥ 19

కం॥ నీనామము వినుతింపని । మానవజన్మంబదేల ◆ మహిలోఁ గద
లుపం । గానలేఁబమసకతిత్తిం । గానొప్పను కుయ్యడాగ ◆
గాను మహేశా॥ 20

కం॥ కంటేని నిన్నే కనవలె । వింటేని చరితమెల్ల ◆ వినవలెను చిక్కై ।
తింటేగా జాలెతినవలెఁ । దుంటరి దేవతలఁగడకుఁ ◆ ద్రోచిమ
హేశా॥ 21

కం॥ దాడధరుఁడు మదిరయింగు । ధ్యానంబై భటులఁబంచి ◆ దండిం
చెదునాఁ । డడగనిల్చియుసుతునిగ । నిండుగఁగాపాడుమో
మనోనీమహేశా॥ 22

కం॥ కాననమున జపనిష్ఠలఁ । బూనిచరింపంగఁజాల పుణ్య ◆ చరి
త్రా । మానసమున ప్రార్థించెద । దీనజనుని బ్రోవు దేవ ◆
దేవమహేశా॥ 23

కం॥ అష్టాంగయోగముద్రల । నిష్టాగోష్ఠిగ నొనర్ప ◆ నేరను మతిహీ
యా । కష్టంబులఁ జేరదు మది । దుష్టాచారంబుఁదొలఁగ ◆
ద్రోయు మహేశా॥ 24

కం॥ శ్రీలావణ్యచరిత్రా । ఫాలాక్షజగద్విలాసభవబంధహరా ।
బాలుని బ్రోవఁగ దడవిం । కేలా దయలేదె శాంభ ◆ వీశమ
హేశా॥ 25

కం॥ ధనమెంతమూలఁ డాఁచినఁ । గనియర్థులకివ్వనట్టి ◆ కలిమేమి
టికిం । చనిమొడి పెద్దల వాక్కుల । వినినింద నొనర్తురుగ్ర ◆
వితతిమహేశా॥ 26

కం॥ సారంగధరుని బ్రోచిన । సారంగధరా ముకుంద ♦ సన్నుత
విభవా । సారంగచర్మవసనా । భూరిబలోపేతపుణ్య ♦ పు
రుషమహేశా॥ 27

కం॥ కలవందురు మునులందున । గలవాదు నుజగములందు ♦ గ
ణుతింపఁగనీ । వలననిజంబు నెఱిఁగెదఁ । గలవ్రాలేవో జగా
నఁ ♦ గానమహేశా॥ 28

కం॥ కరుణాకరనీకన్నను । కరుణాత్మకు లెవ్వరింక ♦ కరకంఠ మ
హేశ । దరమున దురితములను బఁగఁ । బరమాధిపధర్మలోక ♦
పాలమహేశా॥ 29

కం॥ శిరచరణంబులఁ గనుఁగొన । సరసీరుహసంభవుండు ♦ సర
సిజనాభుం । డట్టిఁగి తెలియుఁగలేకను । స్మరియింపరె దైవమ
ని ♦ ప్రసన్నమహేశా॥ 30

కం॥ హాలమిలను దున్నికడకున్ । ఫలమెయ్యెడఁ బొందెనీదు ♦ భ
క్తినొకింతన్ । సలుపనిమనుజుఁడు ధరలో । ఖలుఁడై సంసర
ణనేమి ♦ కాంచెమహేశా॥ 31

కం॥ తలఁపఁబలువిధులజన్నము । లెలమిని కావించు ఫలము ♦
నెంచగ నిన్నున్ దలఁచిన పుణ్యముతో సరి । కలదే శ్రేష్టంబు
ఘనవి ♦ కాసమహేశా॥ 32

కం॥ సేతుజలస్నానమునన్ । బాతకహరణంబటంచు ♦ భ్రమచే
గ్రుంకన్ । బాతకహరనిను వేఁడని । చేతస్సులకదియునేమి ♦
సేయుమహేశా॥ 33

కం॥ తామసమొదలక నిరతము । నోమిననోములు జపంబు ♦ నూ
ర్వేలగు నం। దేమిఫలమిచ్చు దక్షుని । కామం బేమయ్యె నిజ
ముఁ ♦ గనకమహేశా॥ 34

కం॥ దారుకవనముని కాంతల । ధీరత్వముఁ జోరఁ గొన్న ♦ ధీరుఁ
డవనఘా । నేరనినా నేరంబుల । దూరంబుగ సేయనొంత ♦

దొడ్డమహేశా. 35

కం॥ నీపేర శిలలఁగూర్చియు । గోపాలుఁడుబుద్ధినిల్పి ♦ గురుతర
భక్తిన్ । జేపట్టి పూజసల్పఁగ ।ఁగాపాడవె తొల్లినిన్నె ♦ క
ల్ప మహేశా. 36

కం॥ చింతింపను నీనామముఁ।జింతింపను నీదుపాద♦సేవకుమది
లోఁ । జింతింప నిన్నుఁగనఁ దు।శ్చింతలనుఁగంట వేఁగ♦జే
యు మహేశా. 37

కం॥ ఆనందభరితుఁడై మది । సానందుఁడుసంస్తుతింప। సానందుఁ
డవై ♦ యానందమొసఁగ వేవ్వా। జ్ఞానందమునాకొసంగు ♦
మాన్యమహేశా॥ 38

కం॥ ఎక్కడఁజూచిననీవే । యొక్కఁడవై వెలుగునట్టి♦యోగ్యుడ
విక నేదిక్కునఁబూజించెదనా । దిక్కేనీవంచుమనుటకు ♦ దె
లిసెమహేశా॥ 39

కం॥ చక్కనినీనామముతోఁ। జక్కెరయునుపానకంబుఁ ♦ జాలు
నరుచికిం । పెక్కఁగను దాస్యదోయుఁట ♦ మెక్కెదకృపఁ
జూడునాఁడు ♦ మీదమహేశా॥ 40

కం॥ సంకరయనఁజాలకఁదా । శంకరయనిపిల్చుసతిని ♦ చాలిరె
యమరా। ట్కింకరులుముట్టనీదయ । కొంక మతెందైనక
లుఁగ ♦ దుర్గామహేశా॥ 41

కం॥ నినువినుతించెడుచిక్కని । ఘనభల్లముచేశిరంబు ♦ ఖండిం
పఁగనీ । వనుమానముడిగి గావవె । ననుకావఁగఁదడవికేల♦
నయ్యామహేశా॥ 42

కం॥ అసమానమయినభక్తిన్ । వినువక సేవించిమదిని ♦ విను
తించెదయ । బ్బసవేశునియతికారయ । నొసఁగవె మో
క్షంబువిహిత ♦ మొప్పమహేశా॥ 43

కం॥ సోమునివారవ్రతమును । నీమంబుగసల్పునట్టి ♦ నిశ్చలమ

తిరహా । సీమంతినిరక్షించిన । సోమానాపైననెనరుఁ ♦ జూ
పుమహేశా॥ 44

కం॥ బ్రాహ్మాండంబులనెల్లను । బ్రహ్మవునై సృష్టిసల్పఁ ♦ బ్ర
[illegible]యుఁడ । బ్రాహ్మాండమునుపపరమ । బ్రహ్మాంబవు
గ[illegible]నను ♦ వర్యమహేశా॥ 45

కం॥ భూతప్రేతపిశాచము । లాతతప్రియభక్తితోడ ♦ ననవర
తంబుఁగ । భూతేశనిన్నుఁదలఁచును । పాతకహరసర్వభూత♦
భావమహేశా॥ 46

కం॥ రుద్రాక్షలధరియించిన । భద్రాత్ములుసీఁనుకృపకుఁ ♦ బా
త్రులగుమహా । భద్రమువడసిరిమెపుడుఁగ। రుద్రాభక్తి
హారణ ♦ రూపమహేశా॥ 47

కం॥ లింగాంగుఁడయ్యునీపద । సాంగత్యమెఱుంగునతఁడు ♦ స
ర్వాఘంబుల్ । భంగమొనర్చియు నిఁగ జే । రంగనుదివ్యా
త్ముఁడగును ♦ రహితమహేశా॥ 48

కం॥ కలలోఁజూఁచి నవస్తువు । లిలలోఁగనుఁపడనివగిది ♦ నీసం
సారం। బెలమినెలవగనునన్నే । వలనఁగ బ్రోచెదవో భక్త♦
వంద్యమహేశా॥ 49

కం॥ భూతిధరించినమనుజుని । పాతకసంఘంబులడుఁప♦ ప్రభుఁ
డవునీవే । భూతాంతరాత్మనీకృప । భూతిని నాకొసఁగుసా
ధు ♦ పోషమహేశా॥ 50

కం॥ దేహాదులఁదిరమనుచుఁగ । మోహాంధుండైననరుఁడు♦ము
క్తికిఁజనునే। యూహింపమెండమావుల । దాహముఁగొన
దలఁచునటుల ♦ ధరణిమహేశా॥ 51

కం॥ కంటకహారనిభక్తికిఁ । జంటిరేఁచియుబుద్ధినిల్పఁ ♦ జాలఁడువి
నుము । ట్లింటఁగలిగినతంగెడి । జంటిఁగవిడనాఁడినటులఁ ♦
జూడమహేశా॥ 52

కం॥ సతులున్ సుతులున్ బంధులు । హితులున్ సహచారికాళి
హితమునతనకై । హితమాచరింతురనుచున్ ।సతతమునిట్
దల్పడట్టి ♦ జడుఁడుమహేశా॥ 53

కం॥ యువతీజనలోలుండై । ప్రవిమలమతివిడిచి ♦ తుచ్ఛభా
వుండరయన్ । భవహరనీపదసేవకుఁ । డవులఁ జహా యేమి
తెల్పఁ ♦ దరముమహేశా॥ 54

కం॥ పరమేశ్వరయనుచునుతా। నరమరలేకుండఁదలచు।యుబ్బ్రా
గ్రే । సరుసకుకైవల్యంబిడఁ । గరువేనీగుణములెన్నఁ ♦ గ
లనెమహేశా॥ 55

కం॥ నీపాదసేవనంబునఁ । దాపసగణమెల్లముక్తిఁ ♦ దప్పకఁగ
నిరో । గోపాలవినుతవిశ్వ । వ్యాపకసర్వేశపాప ♦ హరణ
మహేశా॥ 56

కం॥ అంజలిఁజేసెదనికభవ । పుంజంబులనెల్లద్రుంచి ♦ ప్రోపు
ము వేగన్ । రంజిత పదయుగశారిపు । భంజనపటుశౌర్య
యుక్త । భావమహేశా॥ 57

కం॥ గోవత్సముఖాండించియు। భావజహరశూలియంచుఁ ♦ బల్కి
నసతిక । కైవలనముక్తిఁగల్గెనొ । ధీవరనుతనీదుమహిమఁ ♦
దెలియమహేశా॥ 58

కం॥ లీలావతినీచరితముఁ । జాలన్ వినుతింపసంత ♦ సముబొం
దుతనీ । వేలవెకోటికలిడియో । కైలాసాచలవిహార ♦ కా
వుమహేశా॥ 59

కం॥ దండమునిగమాతీతా । దండము దుర్మద వినాశ ♦ దయ
యుతహాసా । దండములోకేశ్వరనా । దండను నిల్వంగరా
వె ♦ ధరణిమహేశా॥ 60

కం॥ పంచాక్షరిచేమున్నవి । రించిమొదలుఁగాసమస్త ♦ త్రిదశులుశ్రీశా । ధించిరనిమునులుమున్నను । తించిరి కాదేని

జంబుఁ ♦ దెలసిమహేశా॥ 61

కం॥ పాండవమధ్యమునకు వే । దండహరాపాశుపతముఁ♦ దగని
యువేసీ । యుండకుఁజేరినవారికి । దండిశుభములొదవు టెం
త ♦ తెల్పుమహేశా॥ 62

కం॥ నీమీఁదిభక్తిఁ దప్పక । నామోదముతోఁడఁగొల్చు ♦ యా
శబరునిక । త్యామోదంబొదవఁగదే । వామోకుంబియువె
సత్య ♦ వంద్యమహేశా॥ 63

కం॥ పతిభక్తిమతినినిల్పియు । నతివేమకతోఁడభస్మ ♦ మయిన
లతాంగిక । క్షితిజనులువింతనొందఁగ । నతులితముగనేలి
నాఁడ ♦ వభవమహేశా॥ 64

కం॥ వాదనలయందుశంభుఁడు । మాదికన్నియాచుఁ బల్కు ♦
మాన్యులతోని । మ్మేదినికూరిమిఁగూర్చుము । భూదేవస్తో
త్యసుజన ♦ పోషమహేశా॥ 65

కం॥ ప్రమథాధిపనీకంటెను । ప్రముదాత్మకులెవరుఁగలరు ♦ ప
రికింపఁగనో । విమలాత్మకమానసమున । సముచితముగనం
తసింపు ♦ శరణుమహేశా॥ 66

కం॥ కండలపేఁగులతోఁడుత । నిండియుఁబయిమెఱుఁగుఁగలిగి♦
నెగడెమతనుకై । దండిశుభంబులుగూర్తురు । చండీశ్వర
యేమిదెల్ప ♦ జగతిమహేశా॥ 67

కం॥ తిమ్మనిబ్రంప్పినిచేయుచుఁ । గొమ్మలకైధనముకయ్యుఁ ♦
గుందుచుమదిలో । నిమ్మహినేమార్జించిరి । రమ్మనియుమ
భటులులాగ ♦ రాగమహేశా॥ 68

కం॥ నందియుమిదేలవిడిసీ ।యుందంబగుమోముఁజూపి♦ యానం
దమువే । పొందింపుమిదే నమస్కృతు । లందంబుగనిను
దుపావ ♦ నాంగమహేశా॥ 69

కం॥ శంకర భక్తవశంకర । సంకటహరసర్వలోక ♦ సన్నుతనా

మా । సాకటములఁ దోలఁగనా । వాకఁగను గొను సుధీర ♦
వర్యమహేశా॥ 70

కం॥ భగ్గానవమూకల । దోర్గర్వము నెల్లఁ బాఁ ♦ దోలిన శు
భసం । సర్గా కారుణ్యాంబున । దుర్గాధవనాయఘంబుఁ ద్రో
యు మహేశా॥ 71

కం॥ నిండుశుభంబులొసంగెడి । తాండవకేళివిలాస । దయయు
తహాసా । దండిగ జేతులమోడ్చియు । ఖండపరశు మ్రొక్కి
నాఁడఁ ♦ గావుమహేశా॥ 72

కం॥ ఓంకారరూపనాదగు । హోంకార నెల్లఁ ద్రోలి ♦ యా
ర్యోత్తముగా । శంకరనీకృపచేయవె । సంకటహరసన్నిగా
త్మ ♦ శరణుమహేశా॥ 73

కం॥ చోరగ్రహముల నెల్లన్ । శూరత్వము దాల్చి వేగ ♦ సాక్కఁ
గఁ జేయన్ । ధీరుడవు నిన్ను పొగడఁగ । నేను నే నెంతవాఁ
డ ♦ నిజము మహేశా॥ 74

కం॥ మారీగణముల నెల్లన్ । మారణహోమంబుఁ జేసి ♦ మా
నవతతికే । మారకశుభములొసంగెడి । వీరాంకితంచరా వె
వేగ మహేశా॥ 75

కం॥ అజ్ఞానమనెడితిమిరము । సుజ్ఞానంబనెడిదీప్తి ♦ సోకకయు
న్నన్ । బ్రజ్ఞలఁబలికినఁదొలఁగు నె । సుజ్ఞానంబొసగి కృపను ♦
జూఁడుమహేశా॥ 76

కం॥ సరసగుణాఢ్యులలోనన్ । సరసుఁగాఁ జేయనీదు ♦ స
త్కృపనాపై । నిరతంబును ప్రసరింపన్ । కరుణాకర వేగఁ
జేసి ♦ కావుమహేశా॥ 77

కం॥ వీరాసనంబునందున । సూరిజనుల్ గొల్చుచుండ ♦ సొంపు♦
దలిర్పన్ । గౌరీసతితోఁ గూడియు । ధీరుడవై వెలయుదేవ ♦
దేవ మహేశా॥ 78

కం॥ నీదయనుల్లోపముండున । వాదసలేటికిమదీయ ♦ వాంఛిత
మ్ములన । త్యాదరముతోడఁగూర్పఁగ ♦ రాదేనీవాఁడన
య్యా ♦ గారన మహేశా॥ 79

కం॥ శాంతాకారమనంబున । సంతోషముతోడనిన్ను ♦ సన్ను
తిఁజేసెద । దంతిదనుజమదభంజిత । పంతంబిడి ప్రోవు ప్రా
ణా ♦ పాలన మహేశా॥ 80

కం॥ దిక్కెవ్వరింకనీవే । దిక్కనిమదినమ్మినాఁడ ♦ ధీజనవిను
తా । మ్రొక్కెదఁజేతులమోడ్చియుఁ । జక్కనినీమోముఁ
జూపు ♦ శర్వమహేశా॥ 81

కం॥ ఉత్పాతహరదయానిధి । సత్పావనరూపనిన్నుఁ జక్కఁగ
వేఁడ్కన్ । హృత్పీఠమందునిల్పితి । మత్పాపము లెల్లనణ
చు ♦ మయ్య మహేశా॥ 82

కం॥ కల్పాంతమందుజగముల । నల్పంబుగఁజేసియుదర ♦ మం
దున వేడ్కన్ । నిల్పంగమఱియుసృష్టిని । సల్పఁగరక్షించవి
వే ♦ శర్వమహేశా॥ 83

కం॥ ఆపదలెల్లహరించియుఁ । గాపాడవెనమ్మినాఁడఁ ♦ గారు
ణ్యనిధీ । యీపగిదిఁజాలమేలను । నీపాలిఁటఁబడినవాఁడ ♦
నిజముమహేశా॥ 84

కం॥ నగచేబగచేనైనను । నగుబాటునకైననీఁదు ♦ నామ
ముఁదల్పన్ । మొగమాటముంచికావవె । సుగుణాకరభ
క్తహృదయ ♦ చోరమహేశా॥ 85

కం॥ దేవానీవివిధముగఁ । గావఁగరానట్టివాని ♦ కైవడినుండన్
నేసుతునెనీవెంటన్ । భావముద్రిప్పెదనులోక ♦ పాల
మహేశా॥ 86

కం॥ ఖండితములాడనేరను । దండకవనమందుఁజేరి ♦ దారుణ
జపముల్ । మెండుగఁజేయఁగనొల్లను । భండనరిపుహర

ణానిఖిల ♦ పాలమహేశా॥ 87

కం॥ రిక్తుఁడధర్మము సేర్చఁగ । శక్తుఁడనాఁగానురాజ ♦ సముఖ
ములందున్ । భుక్తినిసంపాదింపఁగ । ముక్తుఁడెపదయతోఁ
డవేగ ♦ బ్రోవుమహేశా॥ 88

కం॥ దుర్మనుల చెల్మిఁగూర్చకఁ । గర్మలలోఁబడఁగనియుక ♦ కా
రుణ్యమునన్ । ధర్మపథంబునుగీర్తియు । నిర్మలబుద్ధినిసు
సత్వ ♦ నిలయమహేశా॥ 89

కం॥ పొందుగగంధాక్షతలా । నందంబగు కుసుమతతియు ♦
నర్పించెదనా । సుందరమగుమానసమం । నందంబుగని
ల్పిసన్ను ♦ గాంభీర్యమహేశా॥ 90

కం॥ భూతచయముం దమకూర్మియు । భూతలమునధర్మపదవిఁ ♦
బుణ్యులచెల్మిన్ । భూతాంతరాత్మనిరతం । బీతీరున నొసగు
మింక ♦ నీశమహేశా॥ 91

కం॥ నిందాస్పదమగువిధములఁ । బొందగరాకుండనింక ♦ భువ
నస్తుతవే । సందేహముడిగికావవె । సుందరభసితాంగ
శర్వ ♦ శూలిమహేశా॥ 92

కం॥ వందనమిదెశూలధరా । వందనమిదెసర్వసంగ ♦ వర్జితదే
వా । వందనమిదెసత్ప్రోషిత । వందనమిదెభక్తసంఘ ♦
వంద్యమహేశా॥ 93

కం॥ నత్యముఁబల్కెడిమనుజున । కత్యాదరమునసుఖంబు ♦ ల
నవరతమిడన్ । బ్రత్యక్షమూర్తివారయు । నిత్యముభజి
యింతునమ్మి ♦ నిన్నుమహేశా॥ 94

కం॥ విమలాచారపరేశా । కమలాధిపవినుతపాప ♦ ఖండనగిరి
జా । రమణసకలాంతరాత్మక । ప్రమధగణాధీశవిజయ ♦
పాలమహేశా॥ 95

కం॥ ధర + గుండికానదీతట । పరమపవిత్ర స్థలమున ♦ భాసిల్లు
చున్నీ । వరుసంగుఁగోర్కెలొసంగెడి । పరమజన స్తోత్యసత్య ♦
భావమహేశా॥ 96

కం॥ హరినుతకల్లూరిపురీ । వరశోభితకీర్తియుక్త ♦ వైభవయు
తనా । మొరనాలకించి వేసు । స్థిరముగ సంపదలొసంగు ♦
దేవ మహేశా॥ 97

కం॥ ధీరోత్తమనుతవపదనవ । సారసములఁగొల్చువాఁడ ♦ సరగు
న శ్రీక । ల్లూరి శేష గిరాయఁడ కోరిశతకమిడితివేగఁ ♦
గొనుముమహేశా॥ 98

కం॥ ఎవరేనియునీశతకముఁ । బ్రవిమలమతితోఁ జదివి ♦ బ్రా
సితవారిజశివశంభోవయమీరఁగ । భువిలోనక్షయశముఁ
గూర్చి ♦ బ్రోవుమహేశా॥ 99

కం॥ మంగళమిదె వృషభధ్వజ । మంగళమిదె శాంభవీశ ♦ మహి
తసు భాషా । మంగళమిదె సుఖదాయక । మంగళమిదె కొని
యుం బ్రోవు ♦ మయ్యమహేశా॥ 100

టి. + గుండికానది అనగా, గుండ్లకమ్మ ఇది శ్రీశైలప్రాగ్ద్వారమగు
త్రిపురాంతకేశ్వర క్షేత్రమునకు,దక్షిణభాగములో రెండుక్రోసులపైనన్నది.

ఇది

శ్రీ భారద్వాజ సగోత్రపవిత్ర కల్లూరి పెద్ద సుందరరామ
మంత్రిపుత్ర । (బాలకవి) శేషగిరిరాయ
విరచిత । మహేశశతకము సర్వము ।
శ్రీయుమామహేశ్వరార్పిత
మస్తు. శ్రీ శ్రీ శ్రీ

శ్రీ మహాదేవ శతకము.
మానసబోధ దండకం.

శ్రీ రజతాచలశృంగాగ్రవాస । కారుణ్యశీల దుర్వాస
తీర్థాల । భూరిదుఃఖవిదార పుణ్యవిహార । మారిసంహారసామ
జనుపదూర । భువనప్రకాశ కర్పూరజనన । కవనప్రవేశసం
కర్షణాక్షీణ । నిర్జరవనినుత నీతిసమేత । మ్రుజ్ఞనవిధి వసం
భరిత । సరసిజోద్భవపోష చంద్రదినభూష । మాలితమానవ
ష సురనుతవేష । ధనపతిమిత్ర మనోజ్ఞాంగనేత్ర । ఘనసుభ
గాత్ర విఖ్యాతచారిత్ర । మహానిహార్యసంచార గానప్రచార ।
మానితాచార నిర్మలవచోధార । హరినుప్రసంగ గోపాలతురం
గ । కరధృతసారంగ కష్టవిభంగ । నంగభీమ విరాజితనా
మ । ప్రణవాక్షరీధామ భంజితకామ । సురమహాకార స
స్థితసార । శరణుయోగవిహార సజ్జనాధార । భవ్యసహస్రా
పద్మసంచార । నవ్యకల్హారధార నటనపిస్తార । యరిపర్గము
గ్రూంచి యగుణంబులంచవి । సుగుణ త్రిగుణప్రచారంబుఁగాంచి
ధారణోపేతవిద్యాశక్తివలన । భూరి శ్రీయుతసాంఖ్యతారక
మనస్క । యోగంబులంను నచ్యుతదివ్యమోక్ష । భోగదా
యకమయ్యుఁ బెలుపొందినట్టి । సరసమహామంత్రదల సాధనవలన । గు
రుతరపాపసంకోశంబు వదలి । పరగనంతగ్వావపథముఁ గుర్తిం
చి । సరగషట్చక్రసంచరణంబుఁదెలిసి । వెలయఁ జెబ్బదిరెండు
వేలనాడులును । సలలితకోశప్రశస్తస్నతులును । నవరంధ్ర
మార్గనిర్ణయవృత్తములును । దశవిధప్రాణవర్తనయోగ్యము
లును । దశవిధేంద్రియకృతవశకార్యములును । గనుఁగొని బ్రా
హ్మైక్యపదవినిపొంను । ఘనతరయోగ ప్రకారంబుఁ జూఁచు
త్రోవగానక పవిత్రుల చెల్మి లేకఁ । గావంగ నెవ్వరికాలంబున
దుఁ । దలఁచెదరంచు హృద్యంబునమిగులఁ । బలు తెరంగులఁ

జంతఁబడుచుండు వేళఁ । దొలిజన్మమున నిన్ను తలచిన పుణ్య ।
ఫలముచేతనో నీప్రభావంబువలన । నో నేఁడు సద్భక్తిమానస
మందు । దీనపోషణకర్తఁగాన సంతోష । కలితుండనగుచు
సాకల్యంబుఁగాను । వలనొప్ప సజ్ఞానవధను కావించి । లింగశరీ
రంబు లీలతోఁ దాల్చి । రంగుగఁ బుణ్యసామ్రాజ్యమహత్వ । మ
రయ హృత్పద్మమధ్యాంతరమందు । పరమపావనీశుభ స్వరూపం
బు । భావన చేసి నిల్పి భక్తి పెంపూన । రమ్యాత్మ నాశరీరంబాల
యముగ । సమ్యక్సుభావప్రసన్నైకరూప । కలిగించియున్నా
య కార్యముల్ వదలి । బలయుక్తసారూప్యపదవిగణింప । వా
దవిరహితమావాహనవిధిగ । వేద సవము హేమపీఠాసనముగ ।
నతులితక్రియ యర్ఘ్యంబుఁగాఁగ । సతతమానందమే స్నానమై
చెలఁగ । నచలత్వభావంబు నాచమానముగ । బ్రచరతోన్నత
మంబరద్వయముఁగాఁగ । ఘనదుఃఖహరణంబు గంధంబుఁగాఁగ
ననయంబు ధర్మవర్తనమక్షతలుఁగ । దలఁపు యజ్ఞోపవీతంబుగా
వెలుఁగ । వలనొప్పనీతిపుష్పంబులై మెలఁగ । బలుమాటలిను
ట సొంపలరధూపముగ । వలఁగొన మానంబు దెలియదీపముగ ।
విమలత్వపదవి నైవేద్యంబుఁగాఁగ । మనసునిల్కడ జయమం
గళంబుగను । తంత్రవిదూరమై దనరు విధంబు । మంత్రపుష్పస
మాన మార్గంబుగాఁగ । ధర్మవర్తనము ప్రదక్షిణోన్నతిగ ।
కర్మరహితము నమస్కారంబుఁగాఁగ । జూపెల్లనీపయి సొంపు
గాఁ నేర్చ । పాపముల్ దోలుట బహువినుతముగ । గాపట్యమి
డి నీతిగానివ్విధమున । గోపతినుతషోడశోపరముల । బూజఁగా
వించితి భువనైకపూజ్య । ధీజనవితతినిందింప గర్వమున । తో
ల్లిదుష్టుల చెల్మివల్ల నావల్లఁ । దల్లిదండ్రుల సదాధర్మవర్తనుల ।
భక్తుల యోగుల బండితోత్తముల । ముక్తులశక్తుఁ బుణ్యావ
ర్తనులఁ । గాంచి మాత్సర్యంబు కన్నుల కెక్క । కొంచమైనను

పాపమంచుహృద్యమునం । దెలియనేరమిచేతంబలుపలువిధుల, ఖలుడన్నై నిందించి కననగనేనెంత । యఘముంగూర్చితినొ దు ష్టాత్ముండనగుచు । రఘురామనుతనామరక్షితసోమ । నమ్మి యున్నాడ సత్యంబుగాసిన్ను । సమ్మతిలో పాపనమితినణంచి। కరుణంజూడవెనీలకంధరశర్వ । పరమేశసర్వేశ సరసవిలాస । ధారుణిగుండికాతీరసంవాస । కారుణ్యసాంద్ర కల్లూరిపురీంద్ర పరమపావన శేషగిరిరాయబోష । శరణుంజేసెద సదాశాంకరీ నాధా॥ శ్రీ శ్రీ శ్రీ

శ్రీ మదుమామహేశ్వరార్పితమస్తు.

(శ్రీ శివభజన కీర్తనలు, ప్రారంభము.)

(గణపతి స్తవము.)

చ॥ సరసగుణాఢ్యు,ధీరజన సన్నుత, పాదసరోరుహార్గ,శుభా। కరు,జగదేకశూరు, కరకంఠతహాభవు,దేవదేవు, భా। సురయశుగుంజరాననునిశోభితెమొప్పమదిగ భజింతునా। దరమునవిఘ్నజాలముసదాహరియించివిజయార్థిదేల్చగ ।

(కీర్తన) హంసధ్వనిరాగము ఆదితాళము ౧

1 భజియింతురా । పార్వతీకుమారా॥ భ ॥భుజగేంద్రహారా పోషించరారా॥ భజియింతురా॥ అనుపల్లవి॥

2 ప్రమధాధిపా । భంజితోగ్రపాపా ॥ప్రమ॥ విమలాప్రదీపా। భీకరాప్రతాపా॥ భ॥.

3 సురపోషితా । సోమవందితా । శ్రీ సుర॥ సరసీజజాతా। సన్నుతాప్రభూతా॥ భ ॥

4 కరిరాట్ముఖా । గ్లావిభూషశిఖా॥ కరి ॥ నిరుపమానలేఖా। నిర్మలైకసుఖా॥ భ ॥

5 యురగవీభుసా । హరివంద్యభాషా॥ యు ॥ సరసాత్మ శేష గిరిరాయపోషా॥ భజియింతు॥ అనుపల్లవి॥

శివ స్తవము, కీర్తన. దర్బారు, ఏకతాళము. ౨

1 రాకేందుశేఖరా । రజితాచలేంద్ర రమ్యప్రభావ॥రాకేం॥
ప్రాకటముగ నీపదపద్మంబుల । భక్తిమీరసన్నుతిసేసి ।సా।
ష్టాంగనమస్కారముజేసి। శ్రీకరతరమ్ము నే చెల్మిజూడ॥ రా॥ పల్లవి॥
2 దీనార్తిభంజితా । దిక్కెవ్వరునీవు వెలియుంగగోరితి। మా
నక శ్రీభూమధ్యన వెలిగెడు మాన్యతనీవు ఘనుడవని । దే। వా
నముసత్కృతులసల్పి । సానందమిడఁగని నాస్మరింతు ॥రాకే॥
3 త్రిపురాంతకేశ్వరా । కృపజూడుము నన్ను నెపమేదల్పక। త్రి॥
కతల కరంతమగు కర్మలోనడిచుఖంబగు మార్గము సాచ్చి ॥సి॥
న్నుపాయింత బుగమెచ్చి । నేదప మొనర్తువాదంబుమాను॥ రా
4 శూరాపరాత్మరా । కారుణ్యముంచవే రామహాత్మ ॥శూ॥
ఢాకు శికల్లూరిపురవరనిరతము దలచెద సద్గుణభావా। మూ
ఢారము నీవే కావా । రారార శేషగిరి రాయపోష॥ రా॥ రజి॥

ఉ॥ ఏలరయూ చలంబు పర। మేశ,మహేశ,గిరీశ,యూశ, గో।
పాలతురంగ భక్తజన। పాపవిభంగ, దయాంతరంగ శ్రీ
పాలనుతాంగ,నీమపద। పద్మయుగంబు నమ్మి కొల్తు ని
బాలకు నెట్లు బ్రోచెదవో। భారము నీయదె పార్వతీపతీ॥

కీర్తన. సావేరి, చతుర శ్రీ.3

1 ఏంతనినిను వేడుదుము । నెవ్వరిదరిఁ జేరియుందుమా । పంత
మేల శ్రీగౌరీ । స్వాంతాంబుజమార్తాండా ॥ఏం॥
2 యేనగమునఁ జాఁగితివో । యొందుఁజరించుచునుంటివో।
గానలోలసి రూపముఁ । గన్నులారఁజూపఁగదె ॥ఏం॥
3 దానవదుర్గర్వహారణ । తాపసజనసంతోషణ । దీనజనుని
కావగవలదే । నాగాభరణధరణ॥ ఏం ॥
4 ఖలుఁడనియంచునుతలంపకు । కపటముమదిదుంచఁబోకు ।
జలరుహజాతాది దివిజసన్నుత పదకమలద్వయ ॥ఏ॥

5 ధరణినికల్లూరి నగర ధామా శ్రీశివశంకర । నిరతకల్లూరి
శేష।గిరిరాయకవీంద్రపోష॥ ఏం॥

గీ॥ బూచులకు తెండ బత్తుల ♦ గాచువాఁడ।
మిత్తి పగవాఁడ వేల్పుల ♦ మేటివాఁడ।
పాములను దాల్పువాఁడ నా ♦ సామివాఁడ।
యెన్నదను బ్రోవుమికనన్ను ♦ గిన్నవాఁడ॥

కీర్తన. ఝంఝూటి, త్రిశ్రగతి. ౪

1 శ్రీగౌరీదేవ నాచిత్తములోన నీ । నామము గొల్చెదానను
కరుణించవే ॥ శ్రీ ॥ జయజయశంకర శాంభవీలోలా॥జ॥
భయహరా శ్రీకరా పాపవిదూర ॥శ్రీ॥ గిరివరశంకర కల్మి
షహరణా । శరణిదెకొనుము దుశ్చరితవిదారా ॥ శ్రీ॥ భా
వాతీతసు భాషసుయుక్తా । పావనచారితా భజియించేద॥శ్రీ॥
ధారుణిలోన కల్లూరిపురీశా । నేరము లెంచక । నెనరున
బ్రోవరా॥శ్రీమ॥

కీర్తన. పున్నాగ, మిశ్రగతి. ౫

1 ఏంతానిర్దయుడావో। సుత్రైనాద యలేదూ । దంతిదానవ
మర్దనా । యింతింతయనరాసి । సంతోషముననాదూ
స్వాంతంబునందూ నత్యంతంబుగానమ్మి ।పంత మేటికిగో।
ల్పుచుంటిద।యాంతరంగ భవాంతకభవా । ద్యంతరహిత
పురాంతకా శ్రీ।కాంతవరనుతసంతసింపా ॥వెం॥

2 నేరానిపసివానీ ।క్రూరానిగాజూడా।ఘోరాగాదురశంకరా ।
మారావిదారా పెం। పూరానీచరితామే । కోరూవాడాన
న్యా।మేరీతిదలచేదో ।భారమెల్లయునీదెభక్తా। ధారభూరిగు
ణాకరా వి । స్తారవిబుధాచారసమ్మత । సూరిజననుతరాగ
మొక్కెద ॥మెం॥

3 జాలామేటికిభక్తాపాలా రక్షింపాగా । లాలితవదనాంబుజా। కాలాంతకాకోపా। మేలానీవానిపై। కైలాసనంచారాక మునియ్యాత్మకా। కూళతనమున దొల్లిదుష్టులగూడి జేసినపాపములగోపాల యానసింప జేయగజాలవో పశిబాలుడవో భ॥ ఏంత॥

4 ధీరాగ్రణివేగ మేరమ్యమాపదపి।జేరాగనియగాదురా। యీరీతిజేసినా నేరీతినీరూదూ। కారాణమైనాసం।సారాసాగరమందూ। కోరికలనొనగూర్పిమహికల్లూరి పట్టణవాస శ్రీమన్నారిహృదయసరోరుహాలకృదయా। యారసంబిడిబ్రోవుశంభో ॥ఏం॥

ఉ॥ నీదయజూడ గావలదెనిక్కముగానినుహృద్యమందు స । మ్మోదముతోడనిల్పుకొనిముఖ్యముగాభజియించువానికిం కేదరిజేరువాడ హితు లెవ్వరుయెవ్వరి నాశ్రయింతు దే । వాదులతోగ్రసంహారణ వాసవపోషణచంద్రభూషణా॥

కీర్తన. ఫరజు, ఏకతాళము. ౬

1 ఈశాకరుణించరా । జగతీశాదయజూడరా॥ యీశామహేశాగిరిజేశాపరమేశానర్వేశా । సురేశాభసితేశాకాళీశశివ॥ ఈశాకరుణిం॥

2 నాగాభూషణ దక్షయాగాధ్వంసకనిగమ రాగావందితపరమభోగా । నిస్వేదనింగిసిగా । రంగూగాబ్రోవ్రావేగా । సంగాతిగనుము బాగా । సమ్మానవానినివిడగా । తగవానెనిక్కమెలుగా । హితమూగా, ఒక్కముగా ॥ యీ॥

3 దండీపాపామనేటినిండదూ కల్మాషమూనానుండీ వాటినివేగమెచండీ శుభమూలుగనవుండీ సజ్జనులకుపాపిగనుండీ నీభక్తిపరుడుగనుండే యూవారలగా చెడిదండీ యేమండీ పరిగాదునుండి ॥ ఈ ॥

4 యేనూ స్నానములయందు మేనూ వడలించూవాడనాను తపమునకు పథముగననూ సజ్జనులామదినిగననూ గురుప్రౌఢిమాటలవిననూ దానములాసేయాలేనూ ధర్మములా నసుపాలేనూ రిక్తుడనూ ముక్తినిగను॥ యా॥

5 మహినీ। కల్గూరివంశఘనునీ శ్రీశేషగిరిసత్కవినీ। యానంద మూర్తిగననీ। మదనగూనుజొచ్చితినీ। రక్షణపేరుగమదిని నెనరుంచావలెనమ్మతినీ। శార్వాణిహృదయవానీ। సత సాతాకనిమెదభువినీ। హితమతినీ। శాలకునీ॥ ఈ॥

గురుస్తవము. నవరోజు, చతురగతి. ౭

1 గురువరి వేగరారా మరునకగొల్చెదా। సారితమంతెల్లను సరగునద్రోలవే॥ గు॥ పాపులచెల్మిని పాపుకనికనీ। దాపునజేరితి కోపముసేయకో॥ గు॥ జ్ఞానముగూర్చి వేసినుతికియ్యాడా। మానసాబ్జంబునా మానకదలచేదా॥ గు॥ మోక్షపథంబును ముదమునజూపవే। పాకొటాతా, దగ్రీ॥ సద్గురుమూర్తి॥ గు॥ నిరతమూ బ్రోవవె నెనరున శేగమ। ధరణిని శేషాగిరి రాయోత్తము॥ గు॥

శాంకరీ స్తవము, ముఖారి, ఆటతాళము. ౮

1 శాంకరీభక్తవశంకరీ శ్రీభ్రమరాంబా॥ శాం॥ పంకజాక్షి జగద్విలాసిని। భవ్యగుణసంధాయినీ,ని। శ్శంకమతినుతియించినాడను। సంకటంబుల బాపుమమ్మా॥ శాం॥

2 పావనీ దుఃఖవిభంజనీ। కాత్యాయనీ। పా॥ దేవినీ పదపద్మముల నాభావమందుననిల్పుకొని। నం। భావనము జేసితిని। భక్తిచేభావజాంతకురాణి। జయయుతా॥ శాం॥

3 పార్వతీ నిఖిలశుభాకరీ। శ్రీశార్వాణీ। పా॥ సర్వశత్రువినాశనీ। దుర్గర్వసంహారణీ మహేశ్వరీ। సర్వసుగుణాకర

భవానీ । సార్వకాలముగావుమాంబా ॥ శాం ॥

4 శాంభవీనిర్జరపోషణీ । శ్రీయింద్రాణీ॥ శాం ॥ సుంభదానవ గర్వఘనసంరంభ సంహారణీ పరేశ్వరి । శంభుహితసద్వర్తనీ విజృంభరూపిణీ కుంభినీశ్వరి॥ శాం॥

5 నేరమూ లెంచకబ్రోవుమూ । లోకేశ్వరీ నేరమూ ధారుణి నిక్కల్లారిపురసం చారిణీ । శ్రీచంద్రసేఖరి । కోరికోల్చెద శేషగిరికవి । ధీరునిరక్షించుగౌరీ ॥ శాం ॥

కీర్తన. దేవగాంధారి, ఏకతాళము ౯

1 ఇంకనయినబ్రోవగరా । వేలగౌరిమిత్రమ నీ ॥విం॥ సంకట ములద్రోలు భక్తసశంకర శివభూతనాధ ॥యింక॥

2 సంతతమునునమ్మియు నుస్వాంతపాపఖండననీ । స్వాంతగబ్ర తిమాలుచుండితి చింతనడుగగానొనర్చ॥ యిం ॥

3 మిక్కుటమగుపాపములో । జిక్కియున్నవాడరనీ । చక్కని ముఖసారసామును । వెక్కసమనకుండజూపి ॥ యింక॥

4 సూరిజననుతాంగక క । ల్లూరిపట్టణాధిపశ్రీ । కారనుగుణ వర్ధనామహింగోరికలొనగూర్చిమించి॥ యిం॥

ఉ॥ వ్యాసపరాశరాదిమునివర్గమునిన్నునుతించి మోక్షసం వాసముగాంచిరంచుబుధవర్యులుబల్కు తదీయవాక్యముల్ భాసురగాత్రనాహృదయపంకజమందునసమ్మి వేగ మి ట్లాసగగొల్చుచుండితియథార్థముగాకృపనేలుధూర్జటీ॥

కీర్తన. శ్రీరాగము, ఏకతాళము. ౧౦

1 శ్రీకరా భవానీనాధాశ్రితపోషణాసదాబ్రోవుహితమతి । నీ కటాక్షంబుంచకయున్నా ।శ్రీకంఠనన్నుగన్గొనంగ నెవరిల॥ శ్రీ॥ యాకరణీదడవై నసరియునా । రాకమలభవవినుతపదనీ

రజ౯। ప్రాకటగుణశాలియుక్తహరసా। ఖ్యాకరాసదాగసం
గస్తుదినే। జేకొనసన్నుతింపుచునుంటిని। హేకృపాజలధ
తలపవే। రాకజేసినట్టితప్పులను నె। న్నాకవేగసంతోష
ముంతోషుత॥ శ్రీకరా॥

2 శంకరా మహాత్మా శర్వాజనాసాయుతాసురాధారగరవర।
యింకనూరావేలశివాణి హృత్సారసాబ్జబాంధవా నిజముగ
ను॥ శం॥ పంకజనేత్రనుతావినువకనే। గొంకకనొకవిధ
నితలచిధారుణి। పొంకముగను భక్తరక్షణనుయీ। శంక
రుండు చేయడయ్యెనని యి। వ్వంకపయుల్ వినజెప్పియు।
మెప్పుగ శంకమూనిదిరముగను నే। ఇంకదప్పుబెట్టనెంచితి
నినా। సంకటంబులెల్లగ విడద్రోచియు॥ శ్రీకరా॥

3 నేరమేమి చేసితీని। నిగమస్తుత్రాత్రిలోకాధపయభవ।
మారనాశనాజయయూపాఘరావశ్రీనుతా మహేశజయకర॥
చారుకరీతిగసత్స్మరణిచినే। మీరిపరమపురుషకనుముగౌరవ।
కారణముగ ప్రార్థనల్ సలుపుదూ। రారమేశనేత్రపూజితగు
భా। కారయికవిడనమ్మముసమ్మతి। గారహీనసనుకృప
గనస। తార్కరనిశ్చలత్వముంచియును క। ల్లారి శేషయా
ఖ్యాతిహితమొప్పగ॥ శ్రీకరా॥

చ॥ జగములు నీవు యందుగలజంతువితానమునీవువృక్షముల్
నగములుసూర్యచంద్రసురనాయక దండధరాదిసర్వదే
వగణమునీవు హే పరమవర్ధన నన్నునెఱుంగనాత
రం। బగునె కృపాబ్ధిదేల్పగదవయ్య భజించెదనయ్య
ధూర్జటీ॥

(మాటలు) హేవిరూపాక్షా హే శరచ్చంద్ర జూటస్థలా ధవళ
భస్మధరా నీయంతవానిమ్మినభక్తుండు కష్టంబుల గాంచు

చున్నాడని సాటివారువిన్న నగరా తగవగునా మొగమాట
ముంచవలదా।

కరహరప్రియ - ఏకతాళం.

భూతభావనీమహావి । భూతినెన్నిదా । పా । తా । కా ।
ముశ్రద । ష్పకసదాచరా ॥ భూ ॥ నిత్యరూపప్రత్యగాత్మనిర్వి క
ల్పకా । సా । త్మా । పా । లా । సచ్చరితశ్రీకరా ॥ భూ ॥ని
ఖిలవస్తుపోషణ నిన్నేనిజంబుగా । సూ । ఖా । కా । రా । ద
క్షునిగవేడెదా ॥భూ॥ మానసమునగొల్తుసదామంగళాత్మకా ।
యూ । నం । దా । త్మా । నా । యడఁకుప్రేమచే ॥భూ॥ భు
వికల్లూరి శేషగిరిసుపోషశంకరా । శి । వా । రా । రా రం ।
జితయశోద్ధితా ॥భూ॥

గీ॥ ఆర్తినడగించుటకుఁజాలినట్టివాఁడు
సర్వసాధులఁగాఁచినసరసుఁడతఁడు
బుద్ధిజాడ్యంబువిడిపలుపోకలుడిగి
యభవునిభజించిసౌఖ్యములందుమనసమ॥

కీర్తన కమాచి ఏకతాళం ౧౨

శివసత్కృపనార్జింపఁగచింతసేయవేలమనసమా ॥శి॥ భవము
నుహరియించునతఁడు బహుసుందరవిగ్రహుండు ॥శి॥ చెడుమా
ర్గముననందుఁజిక్కి జీవహింసనాచరించు । నడుకు పనులమా
నిమెలఁగు । దోషమునడిగట్టుకొనక ॥శి॥ నఖిలలోక సముదయ
మునకాధారుఁడుసర్వమయుఁడు । నఖిల ఫలప్రదుఁడునిత్యుఁడంచి
తగుణసంయుతుఁడగు ॥శి॥ ముందువెనుకలరసిలోకమునకునేను
కానటంచు । నందలినిజమెఱుఁగుసట్టియంతరమున నివసించెడు
॥శి॥ధారుణికల్లూరినగర । ధాముడుపరమేశ్వరుండు ।నిరతముక
ల్లూరిశేషగిరిరాయునిరక్షించెడు ॥శి॥

గీ॥ చలన మొందని సుజ్ఞాన సాధనమున
యాది మధ్యాంతరహితు నవ్యప్రకాశు
దేహు గర్వవిభంజను సోహభావు
వేద్యు పూజ్యు గుణాఢ్యు నే వినుతి జేతు॥

కీర్తన శుద్ధబంగాళ - ఏకతాళం ౧౩

కాంచితి పరమానందము నొందితిఁ గన్నులపండువుగను నా
లో । బంచవన్నెయలపటంబు కావల । బహు విశాలమగు పద్మ
స్థలమున । యంచిత దివ్య కళా పరిపూర్ణము । హాంచిత చి
త్సుఖయుతుని మహేశుని ॥ కాంచి ॥ యారునొకటి వర్జనము జే
సియును । యంతరబాహ్యములరసియును । మీఱి నాదముల తి
తాళింగిటం । కారములో నోంకారము దెలసియు । కోరి నిర్విక
క నిరంజనుని కారణభూతుని గౌరవసూక్తుని ॥ కాంచి ॥ యాఱుస
గములందతి చిత్రంబుగ । నాడియు బాటల బాడియును । సా
ఝుమించిపడియాలు కాంచి వే । సారక మేరుగిరీంద్రము నెక్కియు ।
ధారుణి శ్రీకళ్లూరి శేషకవి । ధీరుఁడు జెప్పిన తీరున మ్రొక్కుని ॥ కాం॥

ఉ॥ మంగళహారతుల్ గొనియు♦మాన్యచరిత్ర జగద్విలాస శ్రీ
భాంగ యశోవిశాల మహి♦తాద్భుతవర్తన దీనపోష వే
దాంగనుతాంగ యోగిహృద♦యాంతరసంస్థిత శ్రీమహేశ గు
ల్లింగ మదీయ గేహమున♦లీలనొనర్పఁ గదయ్య మ్రొక్కెదన్॥

సురట మిశ్రగతి మంగళహారతి. ౧౪

మంగళమిదుగో గైకొమ్మా । భక్తామందానవినుతా మాయ
మ్మా । మంగళమిదుగో విద్యాంగానసుతచరితా । మంగళ
దాయక సంగారజయశీలా । అంగజారిశుభాంగయుత వేదాం
గ నుతయింద్రాంగనాహితభంగమంగళవర్ధితా । దుష్టాంగ
మర్దితసర్వమంగళా ॥ మంగ॥ శాంభవీదీనార్తిహరణీ । సర్వా

శత్రూసంరంభాసాపహారిణీ । శుంభానిశుంభాది సురశత్రూచ్ఛేద
నీ గాంభీర్యరూపిణీ కమలాదళేక్షణా శంభుసమ్మతకార్యవిమలా
రంభకృతవిజృంభమానస । కుంభినీ నుతచరిత వేదారంభహిత
శ్రీశంభురాణీ ॥మంగ॥ గౌరీశాంకరి భైరవీ కాళీ । శ్రీ ఓం,
కారీ శ్రీకారీకౌమారీ । వారాహిబ్రాహ్మీభూభారాసంహారిణీ।
భూరిసౌఖ్యాకరీ ధీరైకభూషణీ సారసాక్షిజగద్విలాసిని । భూరి
దుఃఖమోహాగ్రధ్వంసిని । సూరిజనసంస్తుతస్వరూపిణీ । క్రూ
రజనవిదారిణి ॥మంగ॥ శ్రీమహేశ్వరి యీశ్వరీ సర్వామరా
సేవితపదయుగాళీ । సోమశేఖరు రాణీసామగాన ప్రియా ।కా
మాదిషడ్వర్గవిభంజనీ । శ్రీమహామహిమాను । భా
వవిచిత్సుఖాత్మ ప్రసిద్ధదాయనీ । శ్రీమదైశ్వర్యప్రదాయనీ।భ్రా
మరీ । మోహనామణీ శివా ॥మంగ॥ పరమాకళ్యాణీ రుద్రాణీ
సకలా । పాతాకకల్మషహారిణీ । గిరిరాజపుత్రీక । ర్బుర జనా
నాశనీ । సగసాగుణాకరి । సురవంశారతూణీ । హరి హరబ్ర
హ్మాదినుత సచ్చరిత సత్కరుణాంచితా ॥శ్రీ॥ ధరణి కల్హారి
శేషకవివరు కరుణనేలెడు పరమపావనీ ॥మంగ॥

మంగళహారతి .. ధీరశంకరాభరణం - త్రిశ్రగతి ౧౪.

హారతీమహేశయీశశుభాంగపావనప్రభో । సారాససంభ
వాదిదివిజ సంఘపోషణా కారణా ॥మం॥

(మాటలు) హే హిమపన్నగరాజనంపూజితసౌందర్యశరీరా
యఖిలాంటకోటిబ్రహ్మాండభాండోద్ధరా । కైలాసారణ్యసంచా
రమృదుపాదజలజద్వయా వేదవేద్యా॥

పార్వతీమనోసరోరుహ పద్మబాంధవా శివా । సర్వప్రపం
చరక్షకాత్రిసర్వనిర్జరవందితా॥హార॥

(మాటలు) హే కృపాసముద్రా జగత్త్రికటీకృతగుణభద్రా
సమస్తసృష్టి లయస్థిత కారణ భూతా యనంతావతారా వీ

రాసనస్థితా॥

భక్తపోషణాపరాత్పరపాపనాశనాశివా । ముక్తిస్వరూప మహాదేవాద్యపుణ్యపూరుష శ్రీహరా ॥మ॥

(మాటలు) లసత్కుందమందారచందనకరశ్చంద్రప్రసూన సాం కళాతిరస్కార విరాజమాన ధవళభస్మధారణా శరీరా త్రిపు రాసుర గర్వవిదూరా ॥మహాదేవా॥

యుల్లమందునమ్మికొల్చెదయొప్పుగాదయామతీ । కల్హార శేషయాఖ్యపోషకామ్యమయ్యసుకీవరా ॥ మ౧౫॥

(మాటలు) సర్వేశ్వరా పరబ్రహ్మమూర్తీ శ్రీమద్గండకా తీరసామీప్యస్థిత కల్హారి పురీవరపరిపాలా సమస్త కళ్యాణశీలానమస్తే నమస్తే నమః.

గీ॥ పిన్నవాఁడను తప్పులిందున్నవనుచు
దెలిసి వ్రాయఁగ లేదు నాపలనగలుగు
లోపములనిడియర్ధంబుటీపియుంటిన
గ్రోలిసంతోషమందుచుకోపపడక
సరసవరులారసద్గుణ కలితులారా॥

శ్రీయుమామహేశ్వరార్పణమస్తు,

శివభజనకీర్తనలు సంపూర్ణము.

శ్రీ ర స్తు.

వి న్న ప ము.

ఈకవి, కోటసీమలోని, కల్లూరు పురనివాసులును, ఆర్వేల నియోగి బ్రాహ్మణులునై యున్నారు. వీరు బాల్యము నందనగా, పదునాలుగు సంవత్సరముల వయస్సునందే శతకమును దేవునికొలుకు ముద్దు పలుకులతోడను జక్కని లోకోక్తులతోడను, శతకమునందలి పద్యము లెల్లయును మానస బోధద్విపదయును, శివ భజనకీర్తనలును, మిక్కిలి రసవంతముగా మృదుశైలిని రచియించి యున్నారు. యిప్పుడు వీరికి యిరువది వత్సరముల వయస్సు కలదు. ఇట్టిబాల్యమున బాల సరస్వతీ ఆశుకవియను బిరుదమును గణించి ఘంటకు రెండు వందల పద్యములు ఆశుపూర్వకముగా చెప్పుచూ దినదిన ప్రవర్ధమానముగ తమ కీర్తిని ప్రకాశింపఁజేయుచున్నారు. మఱియు నీకవివరుఁడనేక సభలయందు దిగ్విజయమును బొంది యనేక పండిత బిరుదాంకములఁగాంచు నట్లు జేయు గాత యనియు దీర్ఘాయుష్మంతునిగా నొనర్చు గాతయనియు శ్రీ రామచంద్రుని గుఱించి ప్రార్థించుచున్నాడను.

ఇట్లు,

నందూరి శేషాచార్యకవి.

కృష్ణా డిష్ట్రిక్టు గన్నవరం తాలూకా,

కానుమోలు.